www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 26 నవంబర్ 2022



విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

- మదనపల్లి డివైఇఒ కృష్ణప్ప

ప్రజాశక్తి-వాల్మీకిపురం

విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించి, మెరుగైన ఫలితాలకు కృషి చేయాలని మదనపల్లి డివైఇఒ కృష్ణప్ప అన్నారు. శుక్రవారం స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గుర్రంకొండ, వాల్మీకిపురం, కలికిరి మండలాలకు చెందిన 70 మంది ఉపాధ్యాయులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన సామార్థ్యాలను పెంచేందుకు లర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుపై ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటరత్నం, ఇన్‌ఛార్జ్ హెచ్ఎం అమరనాథరెడ్డి, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ రవీంద్ర రెడ్డి, రిసోర్స్ టీచర్స్ అన్వర్, జయరాంనాయక్, ప్రమోద్, ఉపాధ్యాయులు నాగరాజ పాల్గొన్నారు.

అధిక దిగుబడులు సాధించేలా కృషి



సమావేశంలో మాట్లాడుతున్న సుకుమార్‌రెడ్డి

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

రైతులు వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించే దిశగా వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులకు నూతన ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఖరీఫ్- 2022 సంవత్సరానికి సంబంధించి పంట నమోదు వివరాలు వందశాతం పూర్తి చేశామన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులందరికీ ఎస్ఎంఎస్‌లు పంపడంతో పాటు రైతు భరోసా కేంద్రాలలో ప్రతి రైతుకూ పంట నమోదు వివరాలకు సంబంధించిన రసీదును అందజేయాలన్నారు. రైల్వేకోడూరు, మదనపల్లె ప్రాంతాలలో పండ్ల తోటల పెంపకం పట్ల రైతులు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. మరింత అభివృద్ధి చెందే విధంగా రైతులకు తగిన మెలకువలు ఇవ్వాలన్నారు.రబీ సీజన్‌లో భాగంగా రైతు భరోసా కేంద్రాలలో సబ్సిడీతో కూడిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులను, అందుబాటులో ఉంచాలన్నారు. పంటసాగు నుంచి దిగుబడి వరకు అన్ని దశల్లో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామాల వారీగా ఆర్‌బికెల పరిధిలో వ్యవసాయ సహాయకులు ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటిని ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ అధికారులు, వివిధ శాఖలు హెచ్ఒడిలు పాల్గొన్నారు.

డిఇఒకు వత్తాసు పలకడం దారుణం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కొన్ని ఉపాధ్యాయ సంఘాలు డిఇఒకు వత్తాసు పలుకుతూ సమావేశం నిర్వహించడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సంక్షేమం కోసమా, లేక డిఇఒ కోసం పని చేస్తున్నాయా అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పక్షాన మాట్లాడకుండా డిఇఒకు సపోర్టుగా మాట్లాడడాన్ని ఆత్మ విమర్శ పూర్వకంగా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. డిఇఒ ఉపాధ్యాయులను కులం, మతం పేరుతో దూషించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సంబేపల్లిలో ఒక దళిత విద్యార్థి పాఠశాలలో వేళల్లో చనిపోతే ఆ స్కూల్ ప్రధానో పాధ్యా యుల పైనా కానీ, అందుకు కారకులపైనా కానీ చర్యలు తీసుకోలేదనే మాట వాస్తవం కదా అని అన్నారు. బియ్యం తక్కువ ఉన్నాయని ఒక కస్తూర్బా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలని సస్పెండ్ చేసిన డిఇఒ వీరబల్లిలో 40 మంది విద్యార్థులకు ఫుడ్‌పాయిజ్ అయ్యి అస్వస్థతకు గురైతే ఎందుకు స్పందించలేద ప్రశ్నించారు. ఈ విషయాలు ఉపాధ్యాయ సంఘాల నాయకులకు తెలియకపోవడం విచారకరమన్నారు. రచ్చగొట్టే ధోరణి డిఇఒ మానుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఐఎఫ్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సాయికుమార్, నాయకులు పక్రుద్దీన్ రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ



ర్యాలీలో పాల్గొన్న ఎంపిపి శ్రీదేవి, వైద్య సిబ్బంది

లింగ వివక్ష చట్టరీత్యా నేరం : ఎంపిపి

ప్రజాశక్తి- కలకడ

లింగ వివక్ష చట్టరీత్యా నేరమని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కలకడ వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి డిసెంబర్ 23వ తేదీ వరకు లింగ వివక్ష మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పురుషులకు స్త్రీలు ఏమాత్రం తీసిపోరని తెలిపారు. ప్రతి ఒక్క విషయంలో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నారని చెప్పారు. స్త్రీలను చులకనగా చూడడం సరైన పద్ధతి కాదని తెలియజేశారు. సమాజంలో స్త్రీలు, పురుషులు ఇద్దరు ఒకటేనన్న నినాదాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. అనంతరం వెలుగు కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్ ఎదుట మానవహారం గావించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్ నారాయణ, ఎఎస్ఐ రెడ్డప్ప నాయుడు, ఎపిఎం రమేష్ పంచాయతీ కార్యదర్శులు నందిని, పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్, వాలంటీర్స్ డ్వాక్రా గ్రూపు లీడర్లు ప్రజలు పాల్గొన్నారు. **నందలూరు :** లింగ వివక్షకు స్వస్తి చెబుతామని ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి, ఎపిఎం వసుంధర పేర్కొన్నారు. పట్టణంలో లింగ వివక్షతపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉదయ శంకర్ రాజు, ఎస్ఐ నాయక్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. **పీలేరు:** సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నా ఇంకా వివక్షత చూపడం తగదని ఎంపిడిఒ మురళీమోహన్‌రెడ్డి, ఎంఇఒ బాలాజీ నాయక్ తెలిపారు. వెలుగు, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కోటపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం లక్ష్మణ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు స్వరూప, అక్కయ్యమ్మ, వైఎస్ఆర్‌టియు రాష్ట్ర కన్వీనర్ చిన్నమ్మ, అంగన్వాడీ కార్యకకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వంద రోజుల పని కల్పించడమే లక్ష్యం : ఎపిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను కల్పించడమే లక్ష్యమని ఎపిఒ రమేష్ అన్నారు. శుక్రవారం సామకోటవారిపల్లి, నిమ్మనపల్లి, బండ్లపై గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు- ప్రణాళిక ప్రక్రియ అనే కార్యక్రమంపై సచివాలయం వద్ద గ్రామ సభలను సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ పథకం ద్వారా మండల వ్యాప్తంగా చేపట్టవలసిన పనులను క్షేత్రస్థాయిలో గుర్తించి, పంచాయతీ పరిధిలో ప్రజా ప్రతినిధులతో, అధికారులతో, కూలీలతో చర్చించి ఎంపిక చేసిన పనులను ఆమోదిస్తామని పేర్కొన్నారు. ప్రధానంగా ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తుమన్నారు. మామిడి, జీడి మామిడి, బత్తాయి, జామ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్, అల్లనేరేడు, మునగ, గులాబి, మల్లె వంటి ఉద్యానవన పంట తోటల సాగుపై ఆసక్తి కలిగిన రైతులు ఉపాధి హామీ అధికారులను సంప్రదిస్తే వారికి పథకం ద్వారా సబ్సిడీ రూపంలో విశిష్ట ప్రయోజనాలను కల్పిస్తామని పేర్కొన్నారు. నీటి కుంటల ఏర్పాటు, కాలువల పూడికతీతలు, చెరువుల పూడికతీతలు, ఫారం పాండ్లు, ట్రించులు, ఫిషింగ్ పాండ్లు మొదలగు పనులను ఎంపిక చేస్తామన్నారు. పంచాయతీలో ఆమోదించిన పనులను గ్రామసభలు ముగిసిన అనంతరం మండల అభివృద్ధి అధికారితో చర్చించి తుది నివేదికను జిల్లా అధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో సర్పంచు మహదేవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగమల్లి, గిరిధర్ నాయక్, రాజేష్, సరస్వతి, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్ దివ్యభారతి, పద్మావతి, క్షేత్రస్థాయి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

నేడు ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - రామసముద్రం

మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం పది గంటలకు తహశీల్దార్ విశ్వేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని పేర్కొన్నారు.

హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో సిఐటియు అనుబంధంగా అన్నమయ్య జిల్లా హమాలీ కూలీల యూనియన్ ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులుగా మాదినేని శంకర్, అధ్యక్షులుగా వి.నాగరాజ, ఉపాధ్యక్షులుగా క్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా రసూల్ సాహెబ్, కార్యదర్శిగా మహమ్మద్, కోశాధికారిగా సి.పురుషోత్తం, కమిటీ సభ్యులుగా వెంకట్రమణ, బాబ్జి, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేయడంతో పాటు కూలీ రేట్ల పెంపుపై చర్చించామన్నారు. సిఐటియు జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా సిఐటియు జిల్ల ఉపాధ్యక్షులు డి.వెంకట్రామయ్య, కార్మికులు పురుషోత్తం, రసూల్ సాహెబ్, నాగరాజ, వెంకట్రమణ, దొరబాబు, మహబూబ్ బాష, రెడ్డిబాష, క్రిష్ణ, బాబ్జీ, మహమ్మద్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు

విషజ్వరాలపై అవగాహన కల్పించాలి

- జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

ప్రజాశక్తి-కలకడ

విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వైద్యశాలలో రికార్డులు, సిబ్బంది హాజరు, ల్యాబ్‌లో ఉన్న లాబరేటరీ పరికరాలను తనిఖీలు నిర్వహించారు. అనంతరం బొజ్జగుంటపల్లిలో కీటక జనిత వ్యాధుల కార్యక్రమం, ఫ్రైడే డ్రై డేను పరిశీలించారు. మురికి కాలువలు, నీళ్ల నిలువ వున్న ప్రదేశాలలో లార్వా వున్నది లేనిది పరిశీలించారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి, వాటి అనర్థాల గురించి తెలిపారు. ప్రతి శుక్రవారము ఫ్రై డే డ్రై డే కార్యక్రమం విధిగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కార్యకర్తలకు దోమలవల్ల వచ్చే డెంగీ, మలేరియా, చికెన్ గున్య, పైలేరియా, మెదడువాపు వ్యాధుల గురించి తెలియచేసి, గ్రామాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యల గురించి సూచించారు. ప్రతి సచివాలయంలో డెంగీ, మలేరియా వ్యాధులకు పరీక్షలు చేయుటకు కిట్‌లు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఉయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమములో వైద్యాధికార్లు డాక్టర్ కిషోర్ కుమార్‌రెడ్డి, డాక్టర్ జవహర్ బాబు, ఎంపిహెచ్ఇఒ జయరామయ్య, పిహెచ్ఎన్ సుబ్బరత్న, సూపర్‌వైసర్‌లు ముజీబ్ బాషా, రెడ్డెమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ జమీల్ అహమ్మద్ ఎఎన్ఎం వరలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, డెంగీ, అతిసారా వంటి జబ్బుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజులు కోరారు. కొట్టాల ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని ఎద్దుల వారి కోటలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. మురుగునీటి నిల్వలు తొలగించి బ్లీచింగ్, అబేట్ వంటి మందులు చల్లారు. జ్వరాల బారిన పడిన వెంటనే ప్రభుత్వాసుపత్రిలో వైద్య చికిత్సలు పొందాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగునీటి నిల్వలు తొలగించి దోమల నివారణకు రాత్రివేళ దోమతెరలు వాడాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **నందలూరు:** మండల పరిధిలోని నందలూరు ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దోమల ద్వారా జరిగే వ్యాధుల వ్యాప్తి, వాటి నివారణ పద్ధతులపై అవగాహనా కార్యక్రమం శుక్రవారం మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగీ, మలేరియా, బోధకాలు మొదలగు వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, కావున దోమలు గుడ్లు పెట్టే ప్రాంతాలైన నీరు నిలువ ఉన్న మురికి గుంటలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, వాడని రోలు, ఖాళీ నీటి సీసాలు మొదలగు వాటిలో వర్షపు నీరు నిలవకుండా చేయడం వల్ల దోమల వృద్ధి నిరోధించవచ్చని తెలిపారు. కార్యక్రమం లో డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బారాయుడు, సిహెచ్ఒ వెంకట్ నారాయణ, నందలూరు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మమయ్య, ఎంల్‌హెచ్‌పి ఆరిఫ్, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కలకడ : బొజ్జగుంటపల్లెలో తొట్లను పరిశీలిస్తున్న వేణుగోపాల్

మండీల కేటాయింపులో స్థానికులకే ప్రాధాన్యత



మార్కెట్ యార్డ్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ వెంకటేశ్వర్లు

- మార్కెట్ యార్డు చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి మార్కెట్లో మండీల కేటాయింపులో స్థానికులే ప్రాధాన్యతనిస్తామని రాయచోటి మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైసిపి నాయకులతో కలసి మండీ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి ప్రాంతం మామిడి పండ్ల వ్యాపారానికి ప్రసిద్ధి చెందిందని చెప్పారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు వచ్చి తమకు స్థలాన్ని కేటాయిస్తే మార్కెట్ యార్డు అభివృద్ధి పరచడంతో పాటు ఆదాయం కూడా కల్పిస్తామన్నారు. రాయచోటి పట్టణంలో పండ్ల వ్యాపారులు ఎంత మంది ఉన్నారో తెలియచేస్తే వారికి తగి విధంగా స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. అప్పటికీ స్థలం మిగిలితే కార్పొరేట్ సంస్థలకు ఇస్తామని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దారిని ఏర్పాటు చేస్తామన్నారు. మైనార్టీ నాయకుడు హబీబ్ ఖాన్ మాట్లాడుతూ ఇన్ని రోజులు రాయచోటీ వ్యాపారుల సమస్యలను పట్టించుకొనే నాయకుడు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం మైనార్టీ సంక్షేమం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాష మాట్లాడుతూ మైనార్టీలంటే మన ఎంఎల్ఎకు ప్రత్యేక అభిమానం ఉండడం వల్లే మార్కెట్ యార్డులో ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. రైతు సేవా సంఘం డైరెక్టర్ రవిరాజు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో వ్యాపారాలు నిర్వహిస్తే వ్యాపారులతో పాటు రైతులకూ న్యాయం జరుగుతుందని చెప్పారు. అనంతరం వ్యాపారులతో కలసి మార్కెట్ యార్డు ప్రదేశాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తఫ్రేజాన్, మాజీ చైర్మన్ హారూన్ బాష, బ్రహ్మానందరెడ్డి, పండ్ల వ్యాపారులు సంఘం అధ్యక్షులు మహబూబ్ బాష మార్కెట్ యార్డు డిఎటిఎండి త్యాగరాజు, సెక్రటరీ మదన్ మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జెజెఎంకు రూ.8.96 కోట్ల నిధులు మంజూరు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలానికి 2022-23 ఆర్థిక సంవత్సరానికి జెజెఎం (జలజీవన మిషన్) నిధులు రూ.8.96 కోట్లు విడుదలైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ అశోక్ తెలిపారు. ఈ నిధులను ప్రతి పంచాయతీలో తాగునీటి సౌకర్యం వినియోగిస్తామని పేర్కొన్నారు. తాగునీటి పైప్‌లైన్‌ల ఏర్పాటు, ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు.

ఆత్మీయ సదస్సును విజయవంతం చేయండి

సుండుపల్లి: మండల కేంద్రానికి సమీపంలోని భైరవ గుట్ట ఎన్టీఆర్ కళ్యాణ మండపంలో ఈనెల 27న నిర్వహిహించే రెడ్డి కమ్యూనిటీ ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని మిన్నమ రెడ్డి గంగిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

సచివాలయాలతో ప్రజల వద్దకు పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట/ములకలచెరువు

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో పాలనను ప్రజల వద్దకే తీసుకెళ్లడం జరుగుతోందని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దతిప్పసముద్రం మండలంలో ఆయన పర్యటిం చారు. కాట్నగల్లులో నిర్మాణాలు పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయ భవనం,రైతు భరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. నిరుపేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో సమస్యల సత్వర పరిష్కారం సాధ్యపడుతోందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గిరిధర్, ఎంపిపి మహమ్మద్, జడ్‌పిటిసి శివన్న, కొండ సిద్ధార్థ, వైసిపి నియోజకవర్గ మహిళా కన్వీనర్ అనిత చక్రవర్తి, సర్పంచ్ సందీప్ రెడ్డి, మడుమూరు సర్పంచ్ నాగరత్న భాస్కర్ నాయుడు, ఎంపిటిసి నాగార్జున రెడ్డి, ఎంపీటీసీ సయ్యద్, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ భాష, మల్లెల మాజీ సర్పంచ్ వెంకట్, నక్క మహేష్, పవన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సస్యరక్షణతో మామిడిలో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మామిడిలో నవంబర్, డిసెంబర్ మాసాలలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారి నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం దప్పేపల్లి గ్రామంలో మామిడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్‌లో మామిడి చెట్లకు ఎరువులు నీరు సమృద్ధిగా పెడితే పూత వస్తుందన్నారు. ఈ పూత దశలో తేనె బంక పురుగును నివారించుకుంటే పూత రాలకుండా కాయలు నిలబడతాయన్నారు. మంచి దిగుబడి వస్తాయన్నారు ప్రతి రైతు సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి లాభాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర అధికారులు, రైతులు పాల్గొన్నారు.



మామిడి రైతులతో మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి నాగమణి

నిధులు విడుదల చేయాలి : ఎస్‌డబ్ల్యుఎఫ్



ఆర్‌టిసి డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

ఆర్‌టిసి ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పీలేరు ఆర్‌టిసి డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షులు కె.సి.ఎస్.రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్‌టిసి డిపో కార్యాలయం ముందు ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎపిఎస్‌ఆర్‌టిసి (పిటిఒ)లో జరుగుతున్న కార్మిక వ్యతిరేక కార్యక్రమాలకు నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాత తరహాలోనే ఆర్‌టిసి వైద్య సౌకర్యం కల్పించాలని, 2022 లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించాలని, విద్యుత్ బస్సులను నేరుగా ఆర్‌టిసికే కేటాయించాలని, కన్సార్షియం పేరుతో ఆర్‌టిసి ప్రయివేటీకరణను ఆపాలని, ఓటి, డేఅవుట్ అలవెన్సులు ఏనెలకు ఆనెల చెల్లించాలని, 2017 నుంచి 2021 వరకు అందాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్లను చెల్లించాలని, 2019 పే అరియర్స్‌ను వెంటనే చెల్లించాలని, ఏఎఎస్ స్కీం వెంటనే అమలు చేయాలని, ప్రమోషన్ తీసుకున్న 2096 మంది ఆర్టీసి ఉద్యోగులకు నూతన పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. వెంకట్రామయ్య, ప్రత్యేక ఆహ్వానితులు మాదినేని శంకర, ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యదర్శి హెచ్ఎం బాబు, కె.ఆర్.సి కుమార్, బి.మురళి, బి,నాగార్జున, ఎం.సిశేఖర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బ్రాహ్మణపల్లికు చెందిన టిడిపి నాయకులు శవన సురేష్ నాయుడు శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఇంటి ఆవరణలో ఉన్న సంపులో పడి మృతి చెందారు. మృతుడి నుదుటి, పెదవులపైన తీవ్ర గాయాలు ఉండడంతో కుటుంబ సభ్యులు హత్య జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుడు సురేష్ నాయుడు బ్రాహ్మణపల్లె పరిసర ప్రాంతాలలో గట్టి పట్టు కలిగిన నాయకుడు. బలమైన నాయకుడు కావడంతో రాజకీయ ప్రత్యర్థులు అడ్డు తొలగించి టిడిపి బలాన్ని క్షీణింప చేసే ఎత్తులో భాగంగా ఈ హత్య జరిగి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖం పైన తగిలిన గాయాలను బట్టి పాత కక్షలతో అడ్డు తొలగించుకోవాలనే ప్రయత్నంలో భాగంగా కూడా ప్రత్యర్థులు ఈ హత్యకు పూనుకొని ఉండవచ్చునని అభిప్రాయం వ్యక్తమవుతోంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విభిన్న కోణాలలో కేసును దర్యాప్తు చేస్తున్నారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతుడు శవన సురేష్ నాయుడు

వైసిపి నాయకులే హత్య చేశారు : మృతుడి తల్లి

వైసిపి నాయకులే తన కుమారుడిని హత్య చేశారని మృతుడి తల్లి నిర్మలాదేవి ఆరోపిస్తున్నారు. భూమి వ్యవహారంలో గతంలో తన కుమా రుడు సురేష్ నాయుడుకి, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వైసిపి నాయ కుడికి మధ్యన తగాదాలు ఉండేవని తెలిపారు. ఈ వ్యవహారంలో తనను వారు ఎప్పుడైనా హత్య చేయవచ్చునని పలుమార్లు తన కుమారుడు తనతో చెప్పేవాడని తెలిపారు. రాత్రి సమయంలోనే తన కుమారుడిని హత్య చేసి ఉంటారని, మోకాళ్ళలోతు కూడా లేని సంపులో తనను పడవే శారని ఆరోపించారు.



తంబళ్లపల్లె : మాట్లాడుతున్న తహశీల్దార్ కళావతి

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

ప్రతి ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేయాలని తహశీల్దార్ కళావతి బిఎల్ఒలను ఆదేశించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి ఎన్నికల బూత్ వారి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసిన వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ఒలు నిర్లక్ష్యం చేయకుండా వారి వారి పరిధిలో గ్రామ వాలంటీర్ల సహకారంతో ప్రతి ఓటరు యొక్క ఆధార్ కార్డుని సేకరించి ఫారం సిక్స్ బి లైన్‌లో పూర్తిచేసి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలని సూచించారు. ఇది నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. **పెద్దమండ్యం :** మండలంలోని బూత్ లెవల్ ఆఫీసర్‌లతో తహశీల్దార్ నిర్మలాదేవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీకి మండలంలో 691 మంది ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల నుంచి 9 మంది దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రతి బిఎల్ఒ తమపరిధిలోని ఓటరుకు ఆధార్ కార్డులు అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిటి వెంకటేష్, ఆర్ఐ మహేష్ వీఆర్ఒలు అంజి నాయక్, శ్రీనివాస నాయుడు, రామకృష్ణ, నీలిమా, రఘు, వెంకటేష్, జయరామచంద్ర, బిఎల్ఒలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిడిఒ మల్లారెడ్డి

సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి : డిసిడిఒ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

వార్డు సచివాలయ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని డిసిడిఒ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దిన్నెపాడు, అనంతపురం, లక్కిరెడ్డిపల్లి వార్డు సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేటట్లు చూడాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డు సర్వే వాలంటీర్ ద్వారా చేయించాలన్నారు. ప్రతి ఒక్కరు సచివాలయం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణారెడ్డి, పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

అమ్మ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సౌజన్యంతో ఆదివారం పట్టణంలోని చైతన్య చిల్డ్రన్స్ అకాడమీలో ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్ ఎన్.జనంధ్, డాక్టర్ ఇ.అంకితరెడ్డి, డాక్టర్ ఇ.జాన్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు రకాల జబ్బులకు (షుగరు, బిపి, గుండె సంబంధిత) ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. తమ ఆస్పత్రిలో అత్యాధునిక సాంకేతిక పరికరాలతో అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని చౌకిల్లవారిపల్లెకు చెందిన గోదాల ప్రశాంత్‌కుమార్ అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఆయన భార్య సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఫాతిమా తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గత నెల నాల్గవ తేదీన ప్రశాంత్ కుమార్ కూలి పనులకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లాడన్నారు. ఆ తరువాత ఆయన ఇంటికి తిరిగి రాలేదన్నారు. అతని ఆచూకీ కోసం బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద భార్య సరస్వతి ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేడా

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

శుక్రవారం కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి కుటుంబ సమేతంగా కొన్నిలర్లతో కలిసి దర్శించుకున్నారు.



శ్రీనివాసుడి చెంత మేడా కుటుంబం

మానవతా విలువలు ముఖ్యం : చైర్మన్

ప్రజాశక్తి - రాయచోటి

మానవతా విలువలు కలిగిన జీవితమే ముఖ్యమని మానవతా స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి, ఉపాధ్యాయులు బయారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరిలో మానవత విలువలు కలిగి ఉండాలన్నారు.ఆ పదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందజేయలన్న సద్దుదేశంతోనే విశ్రాంత అధ్యాపకులు రామచంద్ర రెడ్డి మానవత స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశార న్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ తో పాటు ఇతరులను గౌరవించాలన్నారు. ఆపదలో ఉన్న వారి పై సానుభూతి చూపించి సహాయం చేయాలన్నారు. ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యకు ఏ ధనమూ సాటి రాదన్నారు. అనంతరం విద్యలో రాణిస్తున్న విద్యార్థులు మానవత సర్టిఫికెట్లతో పాటు నగదు ప్రోత్సాహకాలను అంద జేశారు. కార్యక్రమంలో మానవత మాజీ అధ్యక్షుడు



చిన్నమండెం : విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన సభ్యులు



రాయచోటి : సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో మానవత సభ్యులు

గుండ్లపల్లి వెంకటేసు, జిల్లా సెక్రెటరీ వెంకట్రామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బి.ఎ .నాగయ్య , సుబ్బారెడ్డి, అబ్దుల్ కలాం యువకేరటం ట్రస్ట్ డైరెక్టర్ వినయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయరాలు ఫాతిమా, రాణి, సుశీల, తరుణ, సావిత్రి, కళావతి, పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **చిన్నమండెం :** విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అవసరమని మానవతా స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మల్లూరు కస్పాలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో మానవతా విలులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యను ఎవరూ దొంగలించలేరని, ప్రతి విద్యార్థీ విద్యనభ్యసించి ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆకాక్షించారు. సర్పంచ్ దేవపట్ల నజీర్‌బాష మాట్లాడుతూ విద్యతోపాటు వినయ విధేయత, పెద్దల పట్ల గౌరవం నేర్చుకోవాలని సూచించారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల సైతం అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి అర్థమే మారిపోయింది : టిడిపి

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలోని వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం అనే పదానికి అర్థమే మారిపోయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు ఎన్నో ఉద్యమాలు చేసి నిర్మించిన వ్యవస్థలను నేడు రాజకీయ మోసగాడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాసి అనైతికమైన, అ ప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తున్నారని వాపోయారు. జగన్ పాలనలో హింస రాజ్యాంగ విధానంగా మారిందన్నారు. ఎమర్జెన్సీ తలపిస్తున్న పోలీసులు బీహార్ కన్నా ఎపిలో అక్రమ నిర్బంధాలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. పోలీసులు చట్ట నిబంధనలను అనుసరించడం లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసీపీ పేటీఎం బ్యాచ్‌తో సహా న్యాయ వ్యవస్థ పై పగడ్బందీగా దాడులు చేస్తూనే ఉన్నారన్నారు హైకోర్టు న్యాయవాదులను దూషిస్తే వారే పిటిషన్ వేసుకోవాల్సిన పరిస్థితి ఇలాంటి స్థితి ఎన్నడూ లేదన్నారు. న్యాయ వ్యవస్థ పై నమ్మకం లేకపోతే పార్లమెంటుకు వెళ్లి ఏపీ హైకోర్టు మూసివేయమని అడగండి అని న్యాయవాదులు వాపోయారంటే ఎంతటి రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే ఆరోపణలు చేస్తూ సాక్షాత్తు ముఖ్యమంత్రి లేఖ రాయడం దేశ చరిత్రలో మొట్టమొదటి సారన్నారు ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు పౌరులను అక్రమంగా ఎత్తుకెళ్లడం, నిర్బంధించడం, ప్రభుత్వంలో ఉన్న పెద్దలు రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేయడం, ప్రభుత్వ భూములను ఆస్తులను అమ్మేయలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడం లాంటి సంఘటనలు బాధాకరమన్నారు. నేడు రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. రాజధాని కోసం తన భూములను త్యాగం చేసిన రైతులపై దాడి చేసి, దళిత రైతుల చేతులకు బేడీలు వేసి తీవ్రవాదుల కింద లాక్కెళ్లడం అత్యంత పాశవికమని చెప్పారు. త్వరలోనే ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. . సమావేశంలో మాజీ జడ్‌పిటిసి నరసారెడ్డి, మండల రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, ఐటిడిపి పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్, జావీద్ టిడిపి నాయకులు ఖలీల్, హర్షద్ పాల్గొన్నారు.

క్రాప్ ఇన్సూరెన్స్‌కు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో అధిక వర్షాలు, వరదల బారిన పడి నష్టపోయిన రైతాంగానికి స్వల్పఊరట లభించనుంది. ఈమేరకు రాష్ట్రప్రభుత్వం శుక్రవారం వాతావరణ ఆధారిత వైఎస్ఆర్ ఫ్రీక్రాప్ ఇన్సూరెన్స్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈమేరకు స్టేట్ లెవల్ కో-ఆర్డినేషన్ కమిటీ పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. 2022 ఖరీఫ్, 2022-23 రబీ సీజన్ల వారీగా నష్టపోయిన రైతాంగానికి పరి హారం వర్తించే అవకాశాలు ఉన్నాయి. ఇందులోభాగంగా ఖరీఫ్ సీజన్‌లో వైఎస్ఆర్ కడప జిల్లాలో బత్తాయి, వేరుశనగ, అన్నమయ్య జిల్లాలో వేరుశనగ, టమోటా పంట లను ఎంపిక చేసింది. ఇందులో బత్తాయికి రూ.1.20 లక్షలు, వేరుశనగకు రూ.62,500 బీమా సదు పాయాన్ని వర్తింపజేసినట్లు తెలిసింది. 2022-2023 రబీ సీజన్ లో కడప జిల్లాలో అరటి, అన్న మయ్య జిల్లాలో అరటి, టమోటా పంటలను ఎంపిక చేసినట్లు సమాచారం. ఇందులో అరటికి రూ.1, 51, 250, టమో టాకు రూ.75,000 వరకు బీమా సదుపాయాన్ని వర్తింపజేసినట్లు సమాచారం.

వైద్య ఆరోగ్య శాఖలో రీ కౌన్సెలింగ్

ప్రజాశక్తి- కడప సిటీ

స్థానిక వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆర్‌డి కోటేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం రీ కౌన్సెలింగ్ నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ స్టాఫ్ నర్సులకు రీకౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. రెగ్యులర్ స్టాఫ్ నర్సులు, కాంట్రాక్టు స్టాఫ్ నర్సులకు కౌన్సెలింగ్ నిర్వహి ంచమన్నారు. మొత్తం 119 మందికి కౌన్సెలింగ్‌కు హాజరు కాగా 47 మంది మాత్రమే కౌన్సెలింగ్‌లో కోరుకున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసమానంగా ఉన్న ఉద్యోగుల సంఖ్యను సమానంగా 14కు కుదిస్తూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు సేవలు అందజేయనున్నారని పేర్కొన్నారు. ఒకరు ఓపి సేవలు నిర్వహణకు, మరొక వైద్యుడు క్షేత్రస్థాయిలో ఫ్యామిలీ పిజిషియన్ సేవలను పర్యవేక్షించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ పత్తికొండ శ్రీను, సీనియర్ అసిస్టెంట్లు రాఘవేంద్రరావు, రామాంజనేయులు, ఎం.శ్రీనివాసులు, కరుణాకర్, సిబ్బందిపాల్గొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు సద్వినియోగం చేసు కోవాలని డిజిఎం జూనా రోజులి కోరారు. శుక్రవా రం ఖాతాదారులకు జన సురక్ష పథకాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవనజ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 599 రోజులకు 7.5శాతం వడ్డీ ఇస్తున్నామని పేర్కొన్నారు. 18 సంవ త్సరాల లోపు వారికి ముస్కాన్ పొదుపు ఖాతా, రికరింగ్ డిపాజిట్‌తో టర్మ్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం విజయ విహారి, ప్రాంతీయ అధికారి భాస్కర్, ఉపాధికారి సుధాకరరావు, ఐటిఐ సర్కిల్ మేనేజర్ ప్రభాకర్, ఎల్ఐసి డివిజనల్ మేనేజర్ అంపయ్య పాల్గొన్నారు.

ఇరిగేషన్ రెగ్యులర్ డిఇగా ఖాసీంసాహెబ్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇంజి నీర్‌గా ఖాసీం సాహెబ్ నియమి తుల య్యారు. ఆయన శుక్రవారం కడప రెగ్యు లర్, అన్నమయ్య ప్రాజె క్టులకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా బాధ్యతలు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కడప రెగ్యులర్ డిఇగా విధులు నిర్వహించారు. ఇరిగేషన్ డిపా ర్టుమెంట్‌లో మూడు నెలల కిందట చోటుచేసుకున్న బదిలీల కారణంగా రెగ్యులర్ డిఇ స్థానం నుంచి తెలుగుంగ ప్రాజెక్ట్ విభాగానికి బదిలీపై వెళ్లారు. అనంతరం చేర్పుల, మార్పుల నేపథ్యంలో కడప రెగ్యులర్, అన్నమయ్య ప్రాజె క్టులకు డిఒగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానన్నారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఇఇ రవికిరణ్, డిఇలు మురళీకృష్ణ, రమణయ్య, జయచంద్రారెడ్డి, ఎఇలు సునీల్, హేమంత్, రామమునయ్య, నాయక్, రెగ్యులర్, అన్నమయ్య ప్రాజెక్ట్ విభాగాలకు చెందిన పలువురు సహచర ఇంజినీర్లు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత పదవులు అధిరోహించాలి

కడప : డాక్టర్ తులసిరెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు వై. విష్ణు ప్రీతం రెడ్డి అన్నారు. శుక్రవా రం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మూడేళ్లుగా విశేష సేవలందించిన మూడు సంవత్సరాలు విశేష సేవలు అందించినతులసిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం రాష్ట్ర మీడియా, సోషల్ మీడియా చైర్మన్‌గా పదోన్నతి కల్పించడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రావాలని వారు అభిలషించారు. విలేకరుల సమావేశంలో నగర ఉపాధ్యక్షుడు మధురెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళబాబు, యువజన కాంగ్రెస్ నాయకులు నందిమండలం విజయ సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

వ్య.కా.స జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా శివకుమార్, అన్వేష్

ప్రజాశక్తి- కడప అర్బన్

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 6వ మహాసభలు మైదుకూరు పట్టణంలో నిర్వహించారు. మహాసభలో నూతన అధ్యక్షులుగా జి. శివకుమార్, జిల్లా కార్యదర్శిగా వి.అన్వేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షులు డి. వెంకటేష్, కె. నర్సయ్య, సహాయ కార్యదర్శులు ఎస్. గురువయ్య, సురేష్ బాబు, కోశాధి కారిగా ఎస్. వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు గా ఎమ్మడి పోలయ్య, ఇత్తడి నారా యణ, ఓబయ్య, దేవా, రాయప్ప, జయరాజ్, రవణమ్మ తో పాటు ముగ్గురి ని కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కడప నగరంలోని పాత బస్టాండ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.అన్వేష్ మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ మహాసభలు జయప్రదంగా నిర్వహించామని చెప్పారు. మహాసభలో రెండు తీర్మానాలు చేశారని తెలిపారు. గ్రామీణ పేదల వలసలు నివారించడానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 200 రోజులు పనులు కల్పించాలని, ధరలకు అనుగుణంగా రూ.600 కూలి ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ యధావిధిగా కొనసాగించాలని తీర్మానం చేశారు.

వెండి రోలింగ్ ట్రోఫీ అందజేత

కడప అర్బన్ : మహిళా జట్టును క్రీడా పోటీల్లో ప్రోత్స హించేందుకు సంగమేశ్వర విద్యాసంస్థల అధినేత ఒంటిగారి సుబ్బానాయుడు, కుమారుడు సుధీర్ రూ. 80 వేలు విలువచేసే వెండి రోలిం గ్ ట్రోఫీని అందజేశారు. శుక్రవారం వైవీయూ విసి సూర్య కళావతికి ట్రోఫీని అందించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ ఒంటిగారి రామ లక్ష్మస్మారకార్థం ట్రోఫీని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ విజయ రాఘవ ప్రసాద్, క్రీడా బోర్డు కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నూతన టెక్నాలజీపై అవగాహన ఉండాలి

కడప సిటీ: విద్యార్థులకు నూతన టెక్నాలజీలపైనా అవగాహనతోపాటు ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ పెంచుకోవాలని ప్రిన్సిపల్ ఆర్. వీర సుదర్శనరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాలలో కోయంబత్తూర్‌కు చెందిన ఫేస్ కంపెనీ వారు మొదటి సంవత్సరం విద్యార్థులు లింక్డ్ ఇన్ ప్రోగ్రాంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ వర్క్ షాప్‌లో విద్యార్థులు పాల్గొనడం ద్వారా ఇంటర్న్‌షిప్ అవకాశాలు పొందవచ్చున్నారు. వర్క్‌షాపులో విద్యార్థులు అవగాహన కల్పించిన్న రిసోర్స్ పర్సన్స్ సంగీత, రోషన్, ప్రియదర్శి నికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిఎస్ఎం విభాగాధిపతి పి.ఎ రమేష్, ఇసిఇ విభాగ అధిపతి బి. ప్రవీణ్ కుమార్, సిఎస్‌సి విభాగధిపతి జి. శ్రీనివాసులు, ఎస్. ఇలియాస్ అలీ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఓటర్ల అక్రమ నమోదుపై చర్యలు తీసుకోవాలి

కడప అర్బన్: ఎమ్మెల్సీ ఓటర్ల అక్రమ నమోదుపై చీఫ్ ఎలక్ట్రోలర్ ఆఫీసర్ పరిశీలనకు ఆదేశించి వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా వివరాలన్నీ అందరికీ అందుబాటులో ఉండే విధంగా బహిర్గతపర్చాలని చెప్పారు. నమోదులో జరిగిన అక్రమాలను అరిక ట్టడానికి పూర్తి స్థాయిలో వెరిఫికేషన్‌కు ఆదేశించి, చర్యలు వెంటనే చేప ట్టాలని డిమాండ్ చేశారు. తిరస్కరింపబడిన ఓటర్ల జాబితాను ప్రకటించాలని తెలి పారు. దీనివల్ల అభ్యంతరాలు చెప్పడానికి, మళ్ళీ దరఖాస్తుచేసుకునేందుకు సుల భమవుతుందని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లతో అనర్హులను ఓటర్లుగా నమోదు దరఖాస్తులను పెద్దఎత్తున నమోదు చేసినట్లుగా ప్రచారం జరుగుతోందని, అర్హుల దరఖాస్తులను తిరస్కరించినట్లు సమాచారం వచ్చిందని తెలిపారు. టీచర్ల లిస్టులు విద్యాసంస్థలవారీగా తెలుసుకొనేందుకు వీలుగా ఫార్మ్‌లోనూ, వైబ్‌సైట్‌లో ఉంచాలని కోరారు. కలెక్టరు స్థాయిలో ఒక ఆఫీసరు పర్యవేక్షణలో ప్రయివేట్ టీచర్ల దరఖాస్తులన్నీ పున:పరిశీలన చేయాలని తెలిపారు. కడప జిల్లాలో ప్రయివేట్ విద్యాసంస్థ యజమానులు, ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థు లుగా ఉన్నందను జిల్లాలో అక్రమాలు ఎక్కువ జరిగాయని తెలుస్తోందని చెప్పారు. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్స్ నియోజవర్గానికి సంబంధించి ఈ నెల 5 నాటికి 1,82,000 నమోదు కాగా, 7 నాటికి 3,54,300 నమోదు అయ్యాయని పేర్కొన్నారు. టీచర్ నియోజకవర్గానికి సంబంధించి 5 నాటికి 22,000 నమోదు కాగా 7 నాటికి 30,298 చేరాయని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి 12 గంటలలోపు 4వేల టీచర్ ఓట్లు, 75 వేల గ్రాడ్యుయేట్ ఓట్లు చేరాయని చెప్పారు. చివరిదశలో ఇలా నమోదయిన వాటిని ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు.



అంగన్వాడీ భవనానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

విద్యా వ్యవస్థలో నూతన ఒరవడి : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రామాపురం

నాడు-నేడు పథకంతో విద్యా వ్యవస్థలో నూతన ఒరవడి తీసుకొచ్చారని మాజీ ఎంఎల్ఎ గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గువ్వల చెరువు, రెడ్డివారిపల్లి అంగన్వాడీ కేంద్రం నూతన భవనాన్నికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకంతో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. విద్యావ్యవస్థలో పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారన్నారు ఆహ్లాదకరమైన తరగతి గదులను నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపిపి, వైసిపి కన్వీనర్ జనార్దన్ రెడ్డి, ఎంపిటిసి మౌలాలి, వైసిపి రాష్ట్ర విభాగ జనరల్ సెక్రెటరీ సూరం సుబ్బారెడ్డి, డాక్టర్ రమణశివయ్య, ఫయాజ్, ముబారక్, లక్ష్మీనారాయణ, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎఎస్ఐగా రఘురామయ్య

ప్రజాశక్తి - గాలివీడు

స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఎఎస్ఐగా రఘురామయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారని ఎస్ఐ వెంకటశివకుమార్ పేర్కొన్నారు. కానిస్టేబుల్ నాగమణి నాయక్ కూడా బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు షారూఖ్, హుసేన్

ప్రభుత్వం ఏదైనా నిలదీస్తాం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ముస్లిమ్ మైనార్టీలకు అన్యాయం చేస్తే ఏ ప్రభుత్వానైనా నిలదీస్తామని షారూఖ్ షిబ్లీ, మౌలానా హుసేన్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం పేద ముస్లిమ్ యువతకు వివాహానికి ఆర్థిక సాయం అందించే దుల్హన్ పథకం అమలు చేయడంలో కృషి చేసిన షారూఖ్‌షిబ్లీ, మౌలానా హుసేన్‌ను శుక్రవారం ముస్లిమ్ మైనార్టీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల తరువాత దుల్హన్ పథకం తెరపైకి తెచ్చిందని చెప్పారు. రాజ్యంగా బద్దమైన పోరాటాలతో తమ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రాయచోటి పట్టణ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్

దళితులపైనే కేసులు దారుణం

ప్రజాశక్తి - రాయచోటి

వైసిపి నాయకులు ఆధిపత్యం కోసం దళితులపైనే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు పెట్టడం దారుణమని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సమస్త రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్, ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తన ఆధిపత్యం కోసం లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల కొత్త మాదిపల్లికి చెందిన బాలకృష్ణ, నాగార్జున ,శంకరయ్య అనే దళిత యువకులపైనే ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి జైలు పాలు చేయడం అత్యంత దారుణమని వాపోయారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై అరాచకాలు తీవ్ర రూపం దాల్చాయని పేర్కొన్నారు. తప్పుడు కేసుకు కారకులైన వారందరిపైనా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి లీగల్ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు విశ్వనాథ్, ఏపీ వడ్డెర విద్యావంతులు వేదిక ఉపాధ్యక్షులు చెల్లారెడ్డయ్య , ఐఎఫ్ఎస్ నాయకులు సాయికుమార్, ఒపిడిఆర్ నాయకులు అక్బర్ అలీ ఖాన్, వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రవాస భారతీయులు

శ్రీకాంత్‌రెడ్డికి ఘన సన్మానం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కత్తార్ దేశంలో నిర్వహిస్తున్న ప్రపంచ ఫుట్ బాల్ (ఫిఫా వరల్డ్ కప్) పోటీలను వీక్షించడానికి వెళ్లిన రాయచోటి ఎంఎల్ఎ గడికోట శ్రీకాంత్ రెడ్డిని అక్కడి తెలుగు సంఘాలు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా, ఆత్మీయంగా ఆహ్వానం పలికాయి. పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రూ 220 బిలియన్ డాలర్ల ఖర్చుతో ప్రపంచ ఫుట్ బాల్ పోటీలును నిర్వహిస్తున్నారని చెప్పారు. కత్తార్ దేశమంతా ఒక పండుగ వాతావరణం నెలకొందన్నారు. వివిధ పనులలో మన తెలుగు వారు అందించిన సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. తెలుగువారికి ఏ కష్టం వచ్చినా తెలుగుఅసోసియేషన్ అండగా నిలబడుతుండడం ప్రశంసనీ యమన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, సంబేపల్లె మండలాసి అశోక్ రాజు తోడుగా ఉన్నారు.

ఉరుసు ఉత్సవాలకు సిఎంను ఆహ్వానించిన పీఠాధిపతి

కడప అర్బన్: అమీన్ పిర్ (పెద్ద దర్గా) దర్గా ఉరుసు ఉత్స వాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని పీఠాధి.పతి ఆరిపుల్లా హుస్సేని ఆహ్వానించారు. శుక్రవా రం విజయవాడ తాడేపల్లి లోని సీఎం క్యాంపు కార్యాల యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. డిసెంబర్ 6 నుంచి 12 వరకు ఉరుసు ఉత్సవాలు ఉంటాయని పీఠాధిపతి సిఎంకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి, ఆరిపుల్లా హుస్సేనే శిష్యులు పాల్గొన్నారు.